

## నూతన కమిటీని అభినందించిన గణపురం ఫోటోగ్రాఫర్లు

గణపురం ప్రజాజ్యోతి జూలై 13:

ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో 110 ఓట్లతో గెలుపొందిన అధ్యక్షులు రగోత్తం ప్రధాన కార్యదర్శిగా కనుకుల శివ, కోశాధికారిగా ఎల్దండి రాకేష్ లు ఎన్నిక కాగా వారిని గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మదార్, మోరే రాజు, కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్, తదితరులు అభినందించారు.


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 14-07-2025 పేజీలు : 7


## ఎస్సీ బాలుర హాస్టల్లో కనీస సౌకర్యాలు కరువు

- విద్యార్థులకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్ విద్యార్థులు
- హాస్టల్ వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం






ఎల్కతుర్తి జులై 13 (ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్సి బాలుర హాస్టల్లో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నమన్న హాస్టల్ విద్యార్థులు. హాస్టల్ మొత్తంలో 32 మంది విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు,దాదాపు మూడు రోజులుగా వార్డెన్ విధులకు రాక విద్యార్థుల కనీస అవసరాలను పట్టించుకోక పోవడంతో విద్యార్థుల చదువులలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వేళకు పాఠశాలకు వెళ్లలేక పోతున్నామని హాస్టల్లో ఉన్న 8 టాయిలెట్స లో కేవలం ఒక్కటే పనిచేయడం మిగతావి పనిచేయకపోవడం బాత్రూంలు సరిగా లేక స్నానాలు చేయకపోవడం వల్ల పిల్లలకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్లో దోమలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయని అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే కాలం అయినందున సరైన బెడ్స్, పరుపులు, దుప్పట్లు లేనందున దోమలు కుట్టి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని తాము బెడ్స్ లేక క్రిందనే పడుకుంటున్నామని రాత్రి వేళల్లో విష పురుగులు, పాములు, తేళ్లు వస్తుండడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎస్సీ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు యొక్క తీవ్ర ఆవేదనను తెలియజేశారు.

మిగతా 7లో...

## పల్లె పంచాయితీ పోరుకు సై




మరిపెడ,జులై11(ప్రజాజ్యోతి): హైకోర్టు తీర్పుతో ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వచ్చింది.సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కోర్టు ఆదేశించడం%ొ%ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధంకావడంతో మరో మూడు నెలల్లో స్పెషల్ అధికారుల పాలన నుంచి స్థానిక పాలకుల పాలన రానుంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల్లో సందడి నెలకొనగా,ఆశావహుల్లో ఉత్సాహం కనిపిస్తోంది.రాష్ట్ర పాలనలో గ్రామపంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయి.గ్రామీణ స్థాయిలో ప్రజలతో మమేకమైతేనే ప్రభుత్వంలో ఉన్న పార్టీకి మరింత బలం చేకూరుతుంది.ప్రజలకు సమయానికి సంక్షేమం,అభివృద్ధి పథకాలు అందించటంతో పాటుగా ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి శరవేగంగా తీసుకెళ్లొచ్చు.అంతే కాకుండా ఎమ్మెల్యేలకు నియోజకవర్గంలో పాలన సజావుగా సాగాలి అంటే లోకల్ బాడీస్, సర్పంచుల ఎన్నికలు అత్యంత అవసరం...

మిగతా 3లో...






## యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వివరాలు 5లో...

## మరిపెడలో సిఐటియు జిల్లా మహాసభలు

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**



**మరిపెడ,జూలై13(ప్రజాజ్యోతి):**
కార్మిక పోరాటాలకు కేంద్రమైన మరిపెడలో సిఐటియు జిల్లా 4వ మహాసభలు నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న తెలిపారు.ఆదివారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండా ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన కార్మిక లోకానికి ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ,లేబర్ కోడ్ ల రద్దు,ఉద్యోగ భద్రత, కనీస వేతనాల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు జిల్లా 4వ మహాసభలు అక్టోబర్ నెలలో మరిపెడలో జరుగుతాయని కార్మిక వర్గం సహాకరించి మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో బెస్త సంపూర్ణ కే ఉపేంద్ర జ్యోతి,సునీత,యాదగిరి పొడుగు గంటి వెంకన్న సీఐటీయూ మండల నాయకులు సురబోయిన బిక్షం ముత్తయ్య,ఎల్లయ్య,కొండవెంకన్నసుంకర ఎంకన్న,సైదులు,శ్రీను,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా వీల్ చైర్ల పంపిణీ




**వరంగల్ సిటీ, జూలై 13 (ప్రజాజ్యోతి):**
నగరంలోని కరీమాబాదులో గల బీరన్న దేవాలయం ప్రాంగణంలో ఆదివారం సిన్సినాటి మిత్రబృందం కుటుంబ సభ్యులు, బొగ్గారపు రామకృష్ణ ఆధ్వర్యంలో ఐదు మంది పేద దివ్యాంగులకు ఉచితంగా ఫ్లోర్ వాకర్ వీల్ చైర్లు అందించారు. కరీమాబాద్ లో జరుగు ఉజ్జయిని మహాకాళి బోనాలు పండగ సందర్భంగా, మహాకాళి తల్లి ఆశీస్సులతో దివ్యాంగులు తమ పనులు చేసుకోవడానికి సులభంగా చేసుకోవడానికి ఉపయోగపడే వీల్ చైర్ లను వితరణ చేయడం జరిగిందని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, కార్యదర్శి బత్తిని రాజు, సలహాదారులు బైల గోపి, బండారి మహేందర్, సభ్యులు మండల అశోక్ మరియు రఫీ, అశోక్ మొదలగువారు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా సమితి సభ్యుడి గా మారగాని బాలకృష్ణ ఎన్నిక



**మరిపెడ,జూలై13(ప్రజాజ్యోతి):**మహబూబాబాద్ సిపిఐ జిల్లా 3 మహాసభలు ఈనెల 5,6తేదీల్లో కురవి మండల కేంద్రంలో జరిగిన జిల్లా మహాసభలో మరిపెడ మండలం నీలి కుర్తి గ్రామానికి చెందిన మారగాని బాలకృష్ణను జిల్లా సమితి సభ్యునిగా ఎన్నిక చేయడం జరిగింది.మరిపెడ మండల కార్యదర్శి కొనసాగుతున్న బాలకృష్ణను పార్టీ విస్తీర్ణ కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దానిని గుర్తించి జిల్లా సమితి సభ్యుడిగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి విజయ సారథి జిల్లా సహాయ కార్యదర్శి నల్ల సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాకు అప్పగించిన ఈ బాధ్యతని భవిష్యత్తులో పార్టీ విస్తీర్ణ కోసం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం అందరిని కలుపుకొని ముందుకెళ్తానని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కు ఉచితంగా ఇసుక సప్లై చేయాలి

**- బిజేపి పార్టీ మండల అధ్యక్షుడు చీమల బిక్షపతి యాదవ్**

**పర్వతగిరి, జులై 13 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక సప్లై చేయాలనీ బి జె పి మండల అధ్యక్షుడు చీమల బిక్షపతి యాదవ్ అన్నారు. మండల కేంద్రంలొ ఏర్పాటు చేసిన సమావేశంలొ ఆయన మాట్లాడుతూ ఇసుక ను దళారులు 6 వెయ్యిల రూపాయలకు ఒక ట్రాక్టర్ ను అమ్ముతున్నారని, మట్టి ని సైతం ఒక టిప్పర్ కు 6 వెయ్యిలు తీసుకుంటున్నారని అన్నారు. ఇండ్ల బిల్లులు కూడా త్వరగా లబ్దిదారులకు అందజేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే మహిళలకు గ్యాస్ సిలండర్ కు 500 రూపాయలు ఇస్తామన్న వాగ్దానం అటకెక్కించారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలండర్ బుక్ చేయగానే మహిళల అకౌంట్ లొ సబ్సిడీ జమ అవుతోందన్నారు. ఈ సమావేశం లొ మండల ఉప



అధ్యక్షుడు యాకయ్య, బి సి. సెల్ గోనే సంపత్, కిసాన్ మోర్చా చంద్రయ్య, కూరపాటి వెంకన్న, వీరాస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కరుణశ్రీ విద్యాలయం పూర్వ విద్యార్థుల "జ్ఞాపకాల పండుగ": గురువులకు అపూర్వ సత్కారం!

**నెక్కొండ, జూలై 13 (ప్రజా జ్యోతి):**
నెక్కొండ మండల కేంద్రంలోని కరుణశ్రీ విద్యాలయంలో 2007-2008 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు, ఆదివారం ఒక అపురూపమైన, హృదయపూర్వక సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి, తమ బాల్య స్మృతులను తిరిగి ఆవిష్కరించారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, కేవలం ఆత్మీయతతో కూడిన ఈ కలయిక, గురుశిష్య బంధానికి, పది కాలాల పాటు నిలిచే స్నేహానికి గొప్ప నిదర్శనంగా నిలిచింది. దాదాపు పన్నెండేళ్ల విరామం తర్వాత ఒకే చోట చేరిన ఈ బృందం, పాఠశాల ఆవరణలో తాము గడిపిన ప్రతీ క్షణాన్నీ, అల్లరి పనులనూ, తరగతి గదిలోని సరదా సన్నివేశాలనూ, పరీక్షల భయాలనూ ఒకరికొకరు గుర్తుచేసుకుంటూ ఆనంద డోలల్లో తేలియాడారు.తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసి, ఉన్నత స్థానాలకు ఎదగడానికి నిస్వార్థంగా మార్గనిర్దేశం చేసిన తమ ప్రియమైన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా విద్యార్థులు ఆత్మీయంగా సన్మానించి, వారి పాదాలకు నమస్కరించి ఆశీస్సులు అందుకున్నారు. గురువుల కళ్ళల్లో ఆనందం, విద్యార్థుల



ముఖాల్లో కృతజ్ఞతా భావం ఈ కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి. ఈ స్ఫూర్తిదాయక సమ్మేళనంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మల్లేశం, ప్రసాద్, శ్రీనివాస్, రాజు, యాకుబ్ తో పాటు ఎందరో పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా, భావోద్వేగంతో పాల్గొన్నారు. ఈ పునఃకలయిక కేవలం ఒక వేడుకగా కాకుండా, జ్ఞాపకాలను పదిలపరుచుకుంటూ, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే ఒక జ్ఞాపకాల పండుగగా చరిత్రలో నిలిచిపోతుంది.

## శ్రీనివాసరావు దశదినకర్మ లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ మంత్రి

**ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి జూలై 13 ప్రజాజ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు' గ్రామంలో(ఆదివారం బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి దశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని, వారి చిత్రపటానికి



నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి పాల కుర్తి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనారా యణరావు, సోమేశ్వ రరావు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులుపాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించాలి

**- స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లా కోఆర్డినేటర్ పి శ్రావణ్**

**మరిపెడ,జులై13(ప్రజాజ్యోతి):**
మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలతో పాటు ఇండ్లలో,ఇనిస్టిట్యూట్లోపారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించాలని,ప్రతి ఒక్కరు వాష్ రూమ్ శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శు భ్రత పాటించాలని,స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లా కోఆర్డినేటర్ పీ శ్రావణ్ అన్నారు.ఆదివారంమండలంలోనివీరారం,పురుషోత్తమయగూడెం గ్రామపంచాయతీలలోస్వచ్ఛభారత్2025మిషన్ఆధ్వర్యంలోసర్వే నిర్వహించారు.తడిచెత్త,పొడిచెత్తసేకరించాలన్నారు.స్వచ్ఛభారత్ప థకంలోభాగంగా ఇప్పటికే వివిధ గ్రామపంచాయతీ ప్రజలకు ఇంటికి రెండుడబ్బాలు ఇవ్వడం జరిగిందన్నారు. దానిని తప్పనిసరిగా సద్వినియోగపరచుకోవాలన్నారు. మరుగుదొడ్లను,సైడ్ కాలువలు,కమ్యూనిటీ హాల్, హెల్త్ సెంటర్లను,ఇన్స్టిట్యూట్లలను బృందం సభ్యులు పరిశీలించినట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్వెస్ట్గేజ్రవిచంద్రపటేల్,ఎంపీఓ డీ సోమ్లానాయక్,పంచాయతీ కార్యదర్శులు,సురేష్,శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# పల్లె పంచాయితీ పోరుకు సై

**మరిపెడ,జులై11(ప్రజాజ్యోతి):** హైకోర్టు తీర్పుతో ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వచ్చింది. సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కోర్టు ఆదేశించడం%ా%ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధంకావడంతో మరో మూడు నెలల్లో స్పెషల్ అధికారుల పాలన నుంచి స్థానిక పాలకుల పాలన రానుంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల్లో సందడి నెలకొనగా,ఆశావహుల్లో ఉత్సాహం కనిపిస్తోంది.రాష్ట్ర పాలనలో గ్రామపంచాయతీలు కీలక పాత్ర పోషిస్తాయి.గ్రామీణ స్థాయిలో ప్రజలతో మమేక మైతేనే ప్రభుత్వంలో ఉన్న పార్టీకి మరింత బలం చేకూరుతుంది. ప్రజలకు సమయానికి సంక్షేమం,అభివృద్ధి పథకాలు అందించ టంతో పాటుగా ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి శరవేగంగా తీసుకెళ్లొచ్చు.అంతే కాకుండా ఎమ్మెల్యేలకు నియోజకవర్గంలో పాలన సజావుగా సాగాలి అంటే లోకల్ బాడీస్, సర్పంచుల ఎన్నికలు అత్యంత అవసరం.అదే విధంగా ప్రతిపక్షాలకు సైతం గ్రామీణ స్థాయిలో పటుత్వం పెంచుకుని పార్టీని మరింత బలోపేతం చేసుకునేందుకు సర్పంచు లోకల్ బాడీ ఎన్నికలు అత్యంత అవసరం.కానీ తెలంగాణ జీపీల్లో గత 13నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలోనే కొనసాగుతుంది. దీంతో ఇటు ప్రభుత్వంపై ప్రజల్లో అనాసక్తి పెరుగుతుండగా. అటు ప్రతిపక్షం ఇది అనువుగా మార్చుకునేందుకు ప్రయత్ని స్తోంది. ఈ నేపథ్యంలో ప్రజల మనోభావాల అనుగుణంగా ప్రభుత్వం కూడా పావులు కదుపుతోంది. ఆలస్య మైనా గ్రామాలపై పూర్తి పట్టు సాధించేందుకు,ప్రజలకు మరింత చేరువై య్యేందుకు ఒక్కొక్కటిగా సంక్షేమాలు అందిస్తూ గ్రామాల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటు ముందుకుసా గుతుంది.ప్రతిపక్షానికి అవకాశం దక్కకుండా ప్రభుత్వానికి సరైన సమయంలో నిర్వహించేందకు ప్రణాళికరు రూపొందిస్తోంది.అంతే దీటుగా బీఆర్ఎస్ కూడా పావులు కదుపుతూ సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని ఎండగ డుతూ గ్రామాల్లో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది.




**ఆశావహుల ఎదురుచూపులు:**
పదమూడు మాసాలుగా గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగు తోంది.పల్లె పోరులో తమ అదృష్టాన్ని పరీక్షించుకొ నుటకు సన్నద్ధమౌతున్న ఆశావాహులకు పరీక్ష పెడుతుంది. ప్రధాన పార్టీలు బలా బలాలు నిరూపణకు ఎదురుచూపులు తప్పడం లేదు. బీసీ కులగణన లెక్కల ఆనంతరం రిజర్వేషన్లు ఖరారు చేసి స్థానిక సమరానికి ప్రభుత్వం సై అంటుందని ఎదురు చూసిన ఆశావహులకు ఎదురుచూపులు తప్పటంలేదు. ఎప్పుడెప్పుడా అని గ్రామాల్లో మాజీలు,తాజాలు అన్ని ఆస్త్రాలు సరి చేసుకుంటుంటే ప్రభుత్వం నెలలు పాటు పొడగిస్తుంటంతో అందరిలో నిరాసక్తతే కనబడుతోంది. ఈ ఆగస్టు, సెప్టెంబర్ నెలలో అయినా లోకల్ బాడీస్ తో పాటుగా పంచాయతీ ఎన్నికలు కూడా నిర్వహిస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు.

**ఆర్థిక వనరుల కోసం**
గ్రామాల్లో అన్నీ అనుకున్నట్లు గానే రిజర్వేషన్ కలిసి వస్తే పోటీలో నిలబ డేందుకు అవసరమైన ఆర్థిక వనరులను ఆశావహులు సమకూర్చుకుం టున్నారు. ఒక్కో ఓటరుకు ఎంత ఇవ్వడమనేది ప్రధానం కాకుండా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగేందుకు అవస రమైన వ్యూహ ప్రతివ్యూహాలను రచిస్తున్నారు. అయితే గతంలో సర్పంచ్గా పోటీ చేసే ఒక్కో అభ్యర్థి సుమారు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు.. కొన్ని జీపీలు 50 లక్షలు వరకు ఖర్చు పెట్టి గెలుపొందారు. ఈసారి మాత్రం ఆ పరిస్థితులు అంతంతమాత్రంగానే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పాటు జరిగి దాదాపు రెండు సంవత్సరాలుగా వస్తున్న బిల్లుల పెండింగ్ రాష్ట్ర ఆర్థిక ఖజానా లోటు ఈసారి స్థానిక ఎన్నికలపై ప్రభావం చూపుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనావేస్తున్నారు.

**పల్లెల్లో బీఆర్ఎస్.. జోష్ లో ఉందా..!**
ప్రభుత్వంలో గ్రామ సర్పంచులుగా బీఆర్ఎస్ పార్టీ సంబంధి కులు అత్యధిక శాతం విజయం సాధించారు. గ్రామాలను అభివృద్ధి పదంలో పరుగులు పెట్టించాలని తలంచారు. ఇటీవల కెసీఆర్ యాక్టివ్ పాలిటిక్స్ లోకి రావటంతో బీఆర్ఎస్ లో నూతన జోష్ నెలకొంది.గ్రామీణ స్థాయిలో బీఆర్ఎస్ బలమైన క్యాడర్ ను కలిగి ఉండటం, సోషల్ మీడియాలో గ్రామీణ స్థాయిలో అత్యధికంగా వారియర్స్ కలిగి ఉండటం బీఆర్ఎస్ కు కలిసచ్చే అంశం. అయితే గతంలో వారి ఆగడాలు, వారి ఆధిపత్యంతో విసిగిపోయిన ప్రజలు గత అసెంబ్లీ, ఎంపీ ఎన్నిక ల్లో ఏక పక్షంగా హస్తం పార్టీకి మొగ్గు చూపారు. అయితే ప్రస్తు తం ఆ తీవ్రత తగ్గిందని,జీపీల్లో తప్పకుండా బీఆర్ఎస్ ప్రభావం చూపుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్ లో ఆశావాహుల లిస్టు రెట్టింపు..**
గత దశాబ్ద కాలం పాటు అప్పటి బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఇబ్బందులకు ఎదురొడ్డి నిలిచిన గ్రామీణ కాంగ్రెస్ నాయకులు, పోటీ చేసి ఓటమిపాలైన లీడర్లు నేడు బరిలో నిలుచుటకు ఆసక్తి చూపుతున్నారు. అంతే కాకుండా పార్టీ అధికారంలోకి వచ్చాకా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన కార్యకర్తలు, నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో బరిలో నిలిచేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే స్థానిక పోరులో నాయకుల తీరు అధికార పార్టీకి తలనొప్పిగా మారేలా కనిపిస్తోంది. పార్టీ అధిష్టానం నామినేటెడ్. పోస్టుల భర్తీలో ఆలస్యం చేయటం,లోకల్ గా ఉన్న క్యాడర్ ప్రభుత్వ పాలసీలను ప్రజల్లోకి తీసుకెళ్లటంలో అలసత్వం చూపుతుండటంతో స్థానిక పోరుకు తిప్పలు తప్పేలా లేవు. ఇప్పటికైనా ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు పాత కొత్త అంతా కలిసి పార్టీని బలోపేతం చేస్తూ,ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమాల ద్వారా అందుతున్న మేలును వివరిస్తే జీపీలను పూర్తిగా హస్తగతం చేసుకోవచ్చు. మొత్తానికి గ్రామీణ పట్టుకోసం అన్ని పార్టీలు పూర్తి కసరత్తులు చేస్తున్నాయి. కానీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో.. ఎప్పుడు సమరానికి సై అంటుందో అన్నది వేచి చూడాల్సిందే.

## కోట శ్రీనివాస్ రావు మృతి సినీ రంగానికి తీరని లోటు

**మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి జూలై 13 ప్రజా జ్యోతి:** ప్రముఖ నటుడు కోట శ్రీనివాస రావు మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుప్రముఖ సినీ నటుడు కోటా శ్రీనివాస్ రావు మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి వారి బౌతిక దేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు సినిమా రంగం గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు.కోట శ్రీనివాసరావు విలక్షణ వెండితెర నటుడు అని వారితో తనకున్న ఆత్మీయా సన్నివేశాలను ఈ సందర్బంగా గుర్తు చేసుకుంటూకోట



ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సత్తా చూపాలి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్**



**రాయపర్తి జూలై 13 ప్రజా జ్యోతి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు విజయమే లక్ష్యంగా పనిచేయాలి అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని గన్నారం, ఎంపీటీసీపై పరిధిలోని ముఖ్య నాయకులతో, ఎంపిటిసి క్లస్టర్ కోఆర్డినేటర్ మచ్చ నీలయ్య ఇతర నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ నాయకులు అఫ్రోజ్ ఖాన్, చైర్మన్ ముద్రబోయిన వెంకటీశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం వెంకటేశ్వర పెల్లి గ్రామాలలో ఆయా గ్రామ పార్టీల అధ్యక్షులు ఆధ్వర్యంలో సనాత సమావేశాలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఎం పీ టి సి కోఆర్డినేటర్ మందడి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమామూలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమ్యా నాయక్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తమపై వచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని గ్రామస్థాయిలో సమస్యలుంటే చర్చించుకోవాలని మనస్పర్ధలు వీడి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు పెదగొని సోమయ్య, జీనుగు సురేందర్ రెడ్డి, ఎండి నయీమ్ ఆకుల సురేందర్ రావు, చిట్టి ఎల్లేష్ జనగాం యాకయ్య కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కేజీ ల బియ్యం నూనె క్యాన్ పంపిణీ



**రాయపర్తి జూలై 13 ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుబిఆదేశాల మేరకు ఆదివారమువరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గాడిపెల్లి రంజిత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్లి ను సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి .ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, పీ ఎ సి ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, స్థానిక పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, గాడపెల్లి మల్లేష్, తాటికాయల కేతమ్మ, గాడిపెల్లి రాజు, గబ్బేట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగా నాయకుల ఆధ్వర్యంలో ముష్కమల్ల సుధాకర్ కు ఘన సన్మానం



**వరంగల్ సిటీ, జూలై 13(ప్రజాజ్యోతి):** మున్నూరు కాపు జిల్లా సంఘం నూతనంగా అధ్యక్షునిగా నగరంలోని 33 వ డివిజన్ కరీమాబాద్ కు చెందిన ముష్కమల్ల సుధాకర్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం నగరంలోని వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు ముష్కమల్ల సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, కోశాధికారి బత్తిని రాజు, సలహాదారులు బైల గోపి, బండారి మహేందర్, నీలం రాజు మొదలగువారు పాల్గొన్నారు.

# కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై పోరాడుదాం

**-కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్రకార్యదర్శి**



**కొత్తగూడ జులై 13 ప్రజాజ్యోతి:** కామ్రేడ్ యాదగిరి యుగంధర్ సంతాప సభను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఇడంపాక శ్రీశైలం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకుల అధ్యక్షతన కొత్తగూడ మండలం లోని యుగేందర్ స్వగృహం వద్ద సంతాపసభను నిర్వహించడం జరిగింది, ఈ యొక్క సంతాప సభకు ముందు తన చిత్రపటానికి పువ్వులువేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ యుగేందర్ కు వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం ఈ యొక్క సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాట్లాడుతూ కామ్రేడ్ యాదగిరి యుగంధర్ తను చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు భావజాలాన్ని అలవర్చుకొని క్రమంగా తను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో కొనసాగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో, రైతాంగ ఉద్యమాలలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వరి కూలి రేట్లు, తునికాకు, తదితర ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించి, రాజ్యం ప్రయోగించిన రాజ్య హింసలో భాగంగా అనేకమైన అక్రమ కేసులు, నిర్బంధాలు, నెలల తరబడి జైలు జీవితాలు గడిపిన గుండె నిబ్బరంతో మొండిగా దండిగా విప్లవోద్యమంలో తను చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో పనిచేసి అమరుడైన కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై నేడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉద్యమకారులను అణచి వేస్తు అక్రమంగా జైల్లో బంధిస్తూ ఎన్కౌంటర్లు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అంతిమంగా కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై తుది కంఠం ఉన్న వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న, పూనెం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. వజ్జ సారయ్య, బూర్కా వెంకటయ్య, ఆగబోయిన నరసక్క పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు, నాయి బ్రాహ్మణ సంఘం నోపా సభ్యులు లింగంపల్లి దయానంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిడతపల్లి యాకయ్య, గుజ్జు దేవేందర్, ఎలకంటి రాజేందర్ లు పాల్గొని ప్రసంగించారు.


# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగుర వెయ్యాలి

**-మాజీ ఎంపీపీ జినుగు అనిమీ రెడ్డి**



**రాయపర్తి జూలై 13 ప్రజా జ్యోతి:** సన్నూరు, వెంకటేశ్వర పెల్లి, జయరాం తండా, బాల నాయక తండా , బురహాన్ పెల్లి, గ్రామాలలో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహించారు.రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఉమ్మడి సన్నూర్ గ్రామంలోరాబోయే స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులుఈ సన్నాహక సమావేశం సన్నూర్, వెంకటేశ్వరపల్లి, జయరాం తండా, బాలు నాయక్ తండా, బురహాన్ పల్లి గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటు చేయగాఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చిన నాయకులు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి బద్దం వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గూబ అశోక్స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమళ్ళు, సుదగాని రంజిత్, గుగులోత్ రమేష్ తాజా మాజీ సర్పంచ్ లు గూబ ఎల్లయ్య, నలామాష సారయ్య, బానోత్ జగన్, పార్టీ ముఖ్య నాయకులు కుందూరు రమేష్ రెడ్డి, పయ్యాల కొమురమ్మళ్ళు, అల్లోజు వేణు, చిన్నపాక శ్రీను, పొన్నం కుమార్, కాయితోజు యాకమాచారీ, ఇంతల కుమార్, సంకినేని మల్లయ్య, పొన్నం సతీష్, సామ్రాట్, సురేష్, రాంబాబు, కొనుకటి రవి, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 13:** పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా వారి సొంత ఇంటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన 14 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంజూరి పత్రాలు అందజేశారు ఇల్లు లేని నిరు పేదలను గుర్తించి విడతల వారీగా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గజ్జి రవి, ప్రధాన కార్యదర్శి గోలకొండ మహేష్, ఎలగొండ చిరంజీవి, నాయకులు కొత్తపల్లి రాము, గోపగాని చిన్న వెంకటేశ్వర్లు, బాలుగ నీలేష్, జన్నె ఓదెలు, కొర్రి అశోక్, గద్దల భద్రయ్య, తిరుపతి, రాజు, సాంబయ్య, రాజేశ్వరి రజిత తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలంగాణ బీసీ ప్రజా సంఘం నాయకులు





**వరంగల్,జూలై13(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనె నిర్ణయంతో ఆదివారం రోజున తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయిని భరత్ మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్ల పై క్యాబినెట్ తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి,పిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీ,బిసి మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.బీసీ బిల్లు ఆమోదించాలని మూడు నెలలు ఎదురుచూసిన కేంద్రం బీసీలకు నిరాశే మిగిల్చిందని,తప్పని పరిస్థితిలోనే చివరికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించడం అభినందనీయమని అన్నారు.బీసీ రిజర్వేషన్ల పై అఖిలపక్ష పార్టీలు రాజకీయం చేయొద్దని కోరుతున్నామని,బీసీ రిజర్వేషన్లను ఎవరు అడ్డుకోవాలని చూసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని,అగ్రకులాలు బీసీ రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలి లేదంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రద్దు కోసం రోడ్డెక్కాల్సి వస్తుందని తెలిపారు.న్యాయస్థానాలను అడ్డుపెట్టుకొని బీసీల అవకాశాలను కాలరాస్తే,వారి మూలాలను పెకిలించి బీసీ ద్రోహులుగా ప్రకటిస్తామని,బీసీ రిజర్వేషన్ల విషయంలో కొన్ని పార్టీల వైఖరి అమ్మ పెట్టడు-అడుక్కోనివ్వదన్న చందంగా వ్యవహరిస్తున్నాయని,క్యాబినెట్ తీర్మానం ముమ్మాటికి ఇది బీసీల పోరాట విజయమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్,మహిళా కన్వీనర్ గుంటి స్వప్న,రాష్ట్ర అధికార ప్రతినిధి చిత్తారి సంజీవ్ కుమార్ రజిత,రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం,మహిళా జిల్లా అధ్యక్షురాలు తురాయి రజిని,జిల్లా కార్యదర్శి కొండ హరి తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు నూనే రవి,తూర్పు నాయకురాలు పద్మ,యూత్ అధ్యక్షులు నాగుల రవి సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ జులై 13(ప్రజా జ్యోతి):** యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూరియా నిల్వలు, సరఫరా, రైతులకు అందుబాటు వంటి అంశాలపై వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులకు అవసరమైన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా యూరియా నిల్వలు డిమాండ్ సరఫరా వివరాలను సమగ్రంగా విశ్లేషించి సమయానికి ఎరువులు అందేలా చూడాలని అధికారులను సూచించారు. అలాగే నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేలా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ అంశం లో వ్యవసాయ శాఖ అధికారులు ముందుండి పని చేయాలన్నారు. రైతులు ఎరువుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా సరిపడా యూరియ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈపాస్ విధానం ద్వారానే యూరియ సరఫరా చేయాలన్నారు. యూరియా సరఫరా నివేదిక ప్రతిరోజు సమర్పించాలన్నారు. యూరియా సరఫరా సజావుగా జరుగుటకు గ్రామాల వారిగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రైతులను రద్దీ తగ్గించుటకు ముందుగానే టోకెన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.సంబంధిత అధికారులు తరచుగా క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి ఇన్చార్జ్, జిల్లా ఉద్యానవనాధికారి శ్రీనివాస రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల ఉద్యానవనాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచ లో ఆర్ఎంపి %డ% పిఎంపి ఇసి మీటింగ్



**టేకుమట్ల జులై 13 ప్రజాజ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ %డ% పిఎంపి వెల్ఫర్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా కమిటీ రేగొండ మండలం కోడవటంచ గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఆర్ఎంపి %డ% పిఎంపి జిల్లా అధ్యక్షులు,ప్రధానకార్యదర్శి కత్తి సంపత్ గౌడ్ %డ% దుబాసి బాలరాజు ఆధ్వర్యంలో జిల్లా ఈసీ మీటింగు జరుపుకోవడం జరిగింది.ఈసందర్భంగా కత్తి సంపత్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపీలకు శిక్షణ తరగతులు సర్టిఫికెట్లు ఇచ్చి ప్రభుత్వ ఆస్పత్రుల్లో 108,104 లో మన సేవలను వినియోగించుకునే తరుణంలో దురదృష్టవశాత్తుఆయనమరణించడంతో మన శిక్షణ తరగతులునిలిచిపోయాయి.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంసిఎం రేవంత్ రెడ్డి మనకు శిక్షణ తరగతులు ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులుకార్యదర్శులకు కార్యవర్గ సభ్యులకు పరిమితికి మించి వైద్యం చేయరాదని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో ఆర్ఎంపి %డ% పిఎంపి వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జయగిరి గ్రామంలో కాంగ్రెస్ మహిళా నూతన కమిటీ ఎన్నిక



**హసన్ పర్తి, జూలై-13 (ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో కాంగ్రెస్ మహిళా శాఖ నూతన కమిటీని ఎన్నిక చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె దయాకర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరిక పూల మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ మహిళా కమిటీలు, బూత్ కమిటీలు సక్రమంగా పనిచేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, పార్టీ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా కృషి చేయాలన్నారు.తరువాత నూతన కమిటీని ప్రకటించారు. గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా ఏలిమి మమత, ఉపాధ్యక్షురాలిగా జనగాని సావిత్రి, ప్రధాన కార్యదర్శిగా రేనుకుంట్ల పద్మ, కార్యదర్శిగా తోపేల రమ్య, కోశాధికారిగా కొంగొంటి కల్పన, సహాయ కార్యదర్శిగా రేనుకుంట్ల సంపూర్ణ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి రమాదేవి, పిట్టల లావణ్య, రుద్రారాపు ఐలకోరమ్మ బాధ్యతలు స్వీకరించారు.బూత్ లీడర్లుగా పల్లె కోమల, కొత్తకొండ సమత, రేనుకుంట్ల దీపిక ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు ఆలేటీ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు కసరబోయిన సుభాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జనగాం సంతోష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు పిట్టల రాజ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేనుకుంట్ల ప్రవీణ్, నేతలు తోపేల రమేష్, పోగుల రాజ్ దుర్గయ్య, దండబోయిన రవి, ఏమిలి పరుశు రాములు, యాటకాల ఐలయ్య, ఏలిమి కుమారస్వామి, కొంగంటి రాజు, రేనుకుంట్ల అనిల్, పంజాల సాంబరాజు గౌడ్, పంజాల పరమేశ్వర్ గౌడ్, గీకురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ 33, 39వ డివిజన్ లలో ఘనంగా కట్ట మైసమ్మ బోనాలు



**వరంగల్ సిటీ, జూలై 13 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 33,39వ డివిజన్ పరిధిలోని సాకరాశి కుంట, శాంతినగర్, హనుమాన్ నగర్, ఏకశిలా నగర్ ఏరియాలలో ఆదివారం కట్ట మైసమ్మ బోనాలు అత్యంత వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ సాకరాశి కుంట ఎస్సీ కాలనీకి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు మాదాసు రాజు ఆధ్వర్యంలో కాలనీవాసులు, మరియు మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదాసు రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాసంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. అదేవిధంగా డివిజన్లోని పలు ప్రాంతాల్లో మైసమ్మ బోనాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ, మైసమ్మ, బొడ్రాయి కమిటీ సభ్యులు కత్తెర శాల వేణుగోపాల్, పులిచేరి నరేందర్, పూజారి సంపత్, ఎలగందుల చిన్ని, ఎనగందుల కుమార్, మాదాసు కుమార్, బరుపట్ల జగన్, గొర్రె చిన్ని, మాదాసు శ్యామ్, కటుకూరి మణికంఠ పాల్గొన్నారు.

# సత్యనారాయణపురం రామాలయంలో దొంగలు పడ్డారు

**-కేసు నమోదు ఎస్ఐ తిరుపతి**



**బయ్యారం,జులై 13. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో శ్రీ కోదండరామ ఆలయంలో శనివారం అర్ధరాత్రి సుమారుగా 12.56 సమయంలో ఆలయంలో దొంగలు పడినట్లు గ్రామస్తులు,స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయంలో హుండి ని,గడ్డ పలుగుతో పగుల గొట్టి దానిలో నగదును ఎత్తుకెళ్లే ప్రయత్నం చేయగా ఆలయం పక్కనే నివాసం ఉండే స్థానికులకు దొంగలు వచ్చిన విషయం శబ్దాలు వినపడడంతో స్థానికులు బయటకు వచ్చి దొంగ వెంట పరిగెత్తడంతో దొంగ పారి పోయినట్లు వారు తెలిపారు.హుండిని ఆలయం కమిటీ నిర్వాహకులు పరిశీలించగా,దొంగ హుండీలో నగదు తస్కరణకు వీలు కాకపోవడంతో గడ్డ పలుగు వదిలి,పారిపోయినట్లు తెలిపారు.ఆలయంలో సిసి పుటేజీల ఆధారంగా దొంగలు ఎవరు అనేది విచారణ ఉంది.దీనిపై బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఆలయ కమిటీ వారు పిర్యాదు మేరకు ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# శరత్ మ్యాక్సీ విజన్ఉచిత కంటి పరీక్షలు



**మరిపెడ,జూలై13(ప్రజాజ్యోతి):** గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో శరత్ మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి ఖమ్మం వారి సహకారంతో ఆదివారం మరిపెడ మండలం ఆనేపురం గ్రామంలో 200 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం కార్యక్రమంలో గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ డివిజనల్ హెడ్ రాంపండు,సేల్స్ మేనేజర్ గజ్జి శంకర్,శ్రీకర్,ఏజెంట్ మిత్రులు తూళ్ళ సంధ్య,మంద నాగార్జున,శరత్ మ్యాక్సీవిజన్ వారి బృందం విక్రమ్ సింగ్,ప్రశాంత్,శ్రీకాంత్,ఖాజపాషా, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరి చంద్రమోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**హసన్ పర్తి, జులై-13(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ నాయకుడు, హనుమకొండ జిల్లా ఆత్మ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జిగా, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కందుకూరి చంద్రమోహన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చాతళ్ళ వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక నేతలు ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్ను కిషన్, యువజన నాయకుడు జిర్ర అనిల్, పార్టీ నాయకులు గొర్రె రమేష్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ లోకకళ్యాణార్థం

**-ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో చండీయాగం**

**-ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి**




**ఎల్కతుర్తి జులై 13 ( ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ. ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పంచకుండాత్మక చండి కుబేర పాశుపత యాగము హైదరాబాద్ తుల్జాభవన్ ధర్మశాల కాచిగూడ నందు ఈనెల స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాడమాసం తేదీ 14, సోమవారం రోజు గణపతి పూజ తో ప్రారంభమై తేది 16, బుధవారం మహా పూర్ణాహుతి తెలంగాణ ప్రభుత్వానికి వేదమహాదా ఆశీర్వచనం పండిత సత్కారం అన్నప్రసాద వితరణతో యాగం సంపూర్ణం అవుతుందనే ఈ విషయము గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విశిష్టమైనటువంటి యాగాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో దూప దీప నైవేద్య అర్చకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అందరు కూడా యాగ ప్రారంభం రోజు 14 వ తారీకు చేరుకోవాలని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా ఉండి రాజ్య పరిపాలన సస్యశ్యామలంగా సాగాలని లోకకళ్యాణార్థం నిర్వహించేటువంటి యాగానికి హన్మకొండ జిల్లా అర్చకులు అందరూ హాజరు అవ్వాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు.

# వంగపహాడ్ లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు క్షీరాభిషేకం



**హసన్ పర్తి, జులై-13(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో, శనివారం వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండలం వంగపహాడ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, డీసీపీ మాజీ డైరెక్టర్ పూలమానిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మార్త రవీందర్, పీఎస్ఎ చైర్మన్ రాజేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు నలబోలు రవీందర్, బూత్ కన్వీనర్లు ఇంజపూరి రాము, అరికెల లెనిన్, మొగిలిచర్ల నందం, వాసాల వంశీ, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పోలాడు రామ్ రెడ్డి, ములకలపల్లి రాజు, గండు అశోక్ యాదవ్, మడూర్ కుమారస్వామి, ముస్కు రమేష్, కాంగ్రెస్ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మందజీన్, సీనియర్ నాయకులు ఎండి ఆకు పాషా, మంద కుమార్ భాష, పైన కుమారస్వామి, పీఎస్-ఎస్ డైరెక్టర్ గణేష్, చింతం కార్తీక్, ఉన్నల రాకేష్, మహారాశి చింటూ, ఆదర్శ, నాగరాజు, చంద్ర సేన తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితుల ఆదరణ



**హసన్ పర్తి,జూలై-13(ప్రజాజ్యోతి):** హసన్ పర్తికి చెందిన పదవ తరగతి 1996-97 బ్యాచ్ విద్యార్థి పోరండ్ల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అతని మృతి వార్త తెలిసి స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంకటేశ్వర్లుకు మద్దతుగా, ఆయన కుటుంబానికి అండగా ఉండాలని అదే బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ముందుకొచ్చారు. వారు అందరు కలసి రూ. 64,000 సేకరించి మిత్రుని కుమారుని పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేసి చెక్కు రూపంలో మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఆయన నివాసంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చాతల్ల వేణుగోపాల్, ఇమ్మడి రాజేందర్, పెద్దమ్మ శ్రీనివాస్, ముప్పు అశోక్, సంపత్ కుమార్, పురుషోత్తం రెడ్డి, కనక స్వామి, వంగ శ్రీనివాస్, రజనీకాంత్, యుగంధర్, శీలం వంశీ, కుమారస్వామి, బతుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విలక్షణ నటుడు కోట మరణం తీరని లోటు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 13,(ప్రజా జ్యోతి):** ప్రముఖ సినీ నటులు, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమకు తీరని లోటు అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. వారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారని, తన విలక్షణ నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారని ఆయన మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# 03వ వార్డు పరిధిలో కాంగ్రెస్ పార్టీ సమావేశం

**సీఎం, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు**



**పరకాల, జూలై 13, (ప్రజా జ్యోతి):** పరకాల స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపాలిటీ 03వ వార్డు పరిధిలో కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పరకాల మునిసిపాలిటీ 03వ వార్డులో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కావలసిన ఏర్పాట్లు మరియు వివిధ కుల సామాజిక వర్గాలను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ శివకుమార్, వార్డు అధ్యక్షులు పోరండ్ల ప్రశాంత్, సిపిఐ నాయకులు ఆలేటి ఉపేందర్, మాదారపు సూర్యప్రతాప్, బోయిని తిరుపతి, పురంశట్టి శివకుమార్, వేముల శ్రీను, పట్టాభి దినేష్, అఖిల్, తోట శివ, వంశీ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయినికి సన్మానం

**సన్మానించిన మంత్రులు,రాష్ట్ర మాజీ యువజన అధ్యక్షులు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 13,(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ లో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తాడిశెట్టి వెంకట్ రావు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ క్రమంలో గతంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన నాయిని రాజేందర్ రెడ్డి నేడు ఎమ్మెల్యేగా గెలుపొందడం సంతోషంగా ఉందని వెంకట్ రావు ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆటో యూనియన్ నూతన కమిటి ఏకగ్రీవ ఎన్నిక

**అధ్యక్షులు గా గూడెల్లి రవి**



**ఎల్కతుర్తి జూలై 13 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల ఆటో యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులు గా గూడెల్లి రవి,ఉపాధ్యక్షులు శనిగరపు రాజయ్య ,ప్రధాన కార్యదర్శి శనిగరం సాంబరాజు,కోశాధికారి కోరే బిక్షపతి,ప్రచార కార్యదర్శి కడారి రాజు ,కమిటి సభ్యులుగా ఎర్ర రాజు, అంబాల సతీష్,గౌడిశాల సాంబరాజు,ఏయిత సంపత్,చిలుముల క్రాంతి,గుడాల సాయి గా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా కొన్నే దేవేందర్ రెడ్డి,ముఖ్య సలహాదారులుగా ముద్దరవేన వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులు గూడెల్లి రవి మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు ప్రతి ఒక్క సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యులందరికి ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండిసమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (జూలై 13):అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను ఆదివారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మేదరమెట్ల గ్రామ శివారులోని చలివాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు రంగాపురం గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. మేదరమెట్ల గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు మంద హరీష్,కొంకటి దీక్షిత్, పెండ్లి అరవింద్, కొంకటి ప్రవీణ్, పెండ్లి భూపతి పై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై వివరించారు. మండలంలో ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని అక్రమంగా ఇసుక తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



## తీన్మార్ మల్లన్న ఆఫీసు పై దాడి చేయడం దుర్మార్గమైన చర్యా

**భూపాల్ పల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి గండు రమేష్**

గణపురం ప్రజా జ్యోతి జూలై 13:తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై గుండాల్లాగా రౌడీలాగా ప్రవర్తించుకుంటూ మల్లన్న ఆఫీసులో ఉన్న వ్యక్తులపై దాడి చేసి ఆఫీసులో ఉన్న ఫర్నిచర్ ను ధ్వంసం చేయడాన్ని మున్నూరు కాపు సంఘము తరపున ఖండిస్తున్నాము ప్రజాస్వామ్యం కూని అయిందని భావిస్తున్నాం అందరూ చూస్తుండగానే ప్రశ్నించే గొంతుక ఆయన మల్లన్న పై దాడి చేయడం అమానుషం ప్రశ్నించే గొంతుకను నులిమి వేస్తే అడిగే వారు ఉండరని వారి యొక్క ఆలోచన విధానం ఉన్నట్టుంది ఒక మల్లన్నకు ఏమైనా అయితే కోట్లాది మల్లన్నలు రోడ్డు ఎక్కుతారు ఇలాంటి దాడులు చేయడం ప్రజాస్వామ్యం లో ముమ్మాటికి తప్పు అని అన్నారు.



## విద్యుత్ అంతరాయం

గణపురం ప్రజాజ్యోతి జూలై13 :
సోమవారం రోజున 11కేవీ దుబ్బపల్లి ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 08:00 గంటల నుండి మధ్యానం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ కోరారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం ప్రజాజ్యోతి జులై 13:
గణపురం మండల కేంద్రంలో ఉపాధ్యాయులు మహతి సాహితీ కవి చక్రవర్తి అవార్డు గ్రహీత కవి రచయిత దాసరి చంద్రమౌళి సుహాసిని ఉపాధ్యాయుల దంపతుల కుమార్తె కుమారి వేదేష్ట శ్రయణ నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుక లో చిన్నారిని ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కటుకూరు శ్రీనివాస్ మాజీ కోఆప్షన్ సభ్యులు చోటేమియా మాజీ జెడ్పిటిసి మోటపోతులశివ శంకర్ గౌడ్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ ఒరుగంటి కృష్ణ దూడపాక దుర్గయ్య అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ చింతనిప్పుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర హాస్టల్లో కనీస సౌకర్యాలు కరువు

**విద్యార్థులకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్ విద్యార్థులు**

**హాస్టల్ వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం**







ఎల్కతుర్తి జులై 13 (ప్రజా జ్యోతి):
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నమన్న హాస్టల్ విద్యార్థులు. హాస్టల్ మొత్తంలో 32 మంది విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు,దాదాపు మూడు రోజులుగా వార్డెన్ విధులకు రాక విద్యార్థుల కనీస అవసరాలను పట్టించుకోక పోవడంతో విద్యార్థుల చదువులలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వేళకు పాఠశాలకు వెళ్లలేక పోతున్నామని హాస్టల్లో ఉన్న 8 టాయిలెట్లు లో కేవలం ఒక్కటే పనిచేయడం మిగతావి పనిచేయకపోవడం బాత్రూంలు సరిగా లేక స్నానాలు చేయకపోవడం వల్ల పిల్లలకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్లో దోమలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయని అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే కాలం అయినందున సరైన బెడ్స్, పరుపులు, దుప్పట్లు లేనందున దోమలు కుట్టి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని తాము బెడ్స్ లేక క్రిందనే పడుకుంటున్నామని రాత్రి వేళల్లో విష పురుగులు, పాములు, తేళ్లు వస్తుండడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎస్సీ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు యొక్క తీవ్ర ఆవేదనను తెలియజేశారు. హాస్టల్లో తనిఖీ చేయాల్సినటువంటి అధికారులు కనీసం హాస్టల్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని హాస్టల్లో బాధ్యతలు నిర్వహించాల్సిన వార్డెన్ సరిగా పట్టించుకోవట్లేదు అని హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మాకు కావలసినటువంటి ఏర్పాట్లు చేసి మా యొక్క ఉజ్వల భవిష్యత్తుకు ఎటువంటి ఆటంకాలు రాకుండా చక్కని విద్యను నేర్చుకునే దిశగా మమ్ములను పట్టించుకుంటారని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గొల్లపల్లి గ్రామంలో ఘనంగా మహంకాళి పండుగ బోనాలు



దేవరుప్పుల జూలై 13, (ప్రజాజ్యోతి):-
మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఆషాడ మాసం పురస్కరించుకొని మహంకాళి మారమ్మ తల్లిలకు యాదవ కులస్తులు నజర్ బోనం బోనాలను ఆదివాదం సమర్పించారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆషాడ మాసంలో గ్రామంలోకి దుష్టశక్తులు శక్తులు రాకుండా మహంకాళి అమ్మవార్ల దీవెనలు ఉండాలని ఆషాడ మాసంలో మహంకాళి తల్లికి బోనాలను గత కొన్ని ఏండ్లుగా చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పెద్ద గొల్ల దూదిమెట్ల సోమలింగం యాదవ్, దూదిమెట్ల బయన్న, వర్రె కొమురయ్య, యాదవ కులస్తులు, మాజీ సర్పంచ్ కోనేటి సుభాషిని నర్సయ్య, మాజీ ఉప సర్పంచి యాకన్న, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీగల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీగల సత్యనారాయణ,గ్రామ పెద్దలు తీగల ఐలయ్య, తీగల రామచంద్రు, జక్కి కొండయ్య, కోనేటి సోమయ్య, తీగల సోమయ్య, తీగల లక్ష్మయ్య, తీగల కొండయ్య, కోనేటి వెంకన్న,తీగల సుదర్శన్, కోనేటి వెంకన్న, తీగల పరిశరాములు, తీగల నాగార్జున, పూజారులు పోతుగంటి సోమ రాములు సత్తెమ్మ, వజ్రమ్మ, జవ్వారపు వీరస్వామి, బట్ట సైదులు, బట్ట వేణు, నూకల యాదగిరి బట్ట దుర్గయ్య, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాద్రిలో గోటి కోటి తలంబ్రాల విత్తనాలకు ప్రత్యేక పూజలు



గణపురం ప్రజాజ్యోతి జులై 13 :
భద్రాచల సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించే విషయం తెలిసిందే. 2026 శ్రీరామనవమి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించే కోటి గోటి తలంబ్రాల తయారీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీరామదాసు భక్త మండలి వారు ఆదివారం వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య ధాన్యానికి పూజలు నిర్వహించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు.ఈ ధాన్యాన్ని రామదాసు తిరుపతమ్మ-తిరుపతి దంపతులు వారి స్వంత క్షేత్రంలో పలుమార్లు పూజలు నిర్వహించి పండిస్తారు. ఇలా పండించిన ధాన్యాన్ని భక్తుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిపించి సీతారాముల కళ్యాణానికి వినియోగిస్తారు ఈ కార్యక్రమాన్ని 9 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని రామదాసు తిరుపతి తెలిపారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు..